**274వ అధ్యాయం**

## ٢٧٤ - بَابُ النَّهْيِ عَنْ إِظْهَارِ الشَّمَاتَةِ بِالْمُسْلِمِ

## ముస్లింకు బాధ కలిగిందని సంబరపడిపోవటం తగదు

قَالَ اللهُ تَعَالَى: ﴿إِنَّمَا ٱلْمُؤْمِنُونَ إِخْوَةٌ﴾ [الحجرات: ١٠]. وقَالَ تَعَالَى: ﴿إِنَّ ٱلَّذِينَ يُحِبُّونَ أَن تَشِيعَ ٱلْفَٰحِشَةُ فِى ٱلَّذِينَ ءَامَنُوا۟ لَهُمْ عَذَابٌ أَلِيمٌ فِى ٱلدُّنْيَا وَٱلْءَاخِرَةِ﴾ [النور: ١٩].

١٥٧٩ - وعنْ وَاثِلَةَ بْنِ الأسْقَعِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَا تُظْهِرِ الشَّمَاتَةَ لأخِيكَ، فَيَرْحَمَهُ اللهُ وَيَبْتَلِيكَ» رواه الترمذي وقال: حديثٌ حسنٌ.

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "విశ్వాసులు పరస్పరం అన్నదమ్ములు." *(హుజురాత్:10)*

"విశ్వాసుల్లో అశ్లీలత వ్యాపించాలని కోరేవారు, ప్రపంచంలోనూ, పరలోకంలోనూ వ్యథాభరిత మైన శిక్షకు అర్హులు." *(నూర్: 19)*

1579. హజ్రత్ వాసిలా బిన్ అస్ఖా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: నీ సోదరునికి బాధ కలిగిందని సంబరపడిపోకు. దేవుడు అతని మీద దయజూపి నిన్ను పరీక్షకు గురిచేయగలడు.

*(తిర్మిజీ-హసన్)*

*(సుననె తిర్మిజీలోని సిఫతుల్ ఖియామా అధ్యాయాలు)*

### ముఖ్యాంశాలు

నిజమైన విశ్వాసి తోటి విశ్వాసి బాధల్లో ఉంటే అతని బాధను తన బాధగా భావిస్తాడు. అతను సంతోషంగా ఉన్నప్పుడు అతని సంతోషంలో పాలుపంచుకుంటాడు. అంతేగాని ఇతరులు బాధల్లో ఉండటం చూసి తను సంతోషంతో కేరింతలు కొట్టడు. అది విశ్వాసి నైతికతకే విరుద్ధం. ఈ వైఖరిని దేవుడు చాలా అసహ్యించుకుంటాడు. అంతేకాదు ఆయన తలచుకుంటే ఆ ఆనందరాయుణ్ణి ఇహలోకంలోనే ఏదో ఒక కష్టానికి గురిచేసి తగిన శాస్తి చేయగలడు.

وفي الباب حديثُ أبي هريرة السابقُ في باب التَّجَسُّسِ: «كُلُّ الْمُسْلِمِ عَلَى الْمُسْلِمِ حَرَامٌ» الحديثَ.

ఇమామ్ నవవీ (రహ్మలై) ఇలా అంటున్నారు: ఇంతకుముందు 'గూఢచర్యం' అధ్యాయంలో వచ్చిన "ప్రతి ముస్లిం ఇతర ముస్లిం పాలిట నిషేధితుడు (గౌరవనీయుడు)" అన్న అబూహురైరా హదీసు ఈ అధ్యాయానికి కూడా వర్తిస్తుంది.